PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

శుక్రవారం 03-04-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 210 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

# ట్రంప్ చితిమంటల్లో ప్రపంచం విలవిల



పశ్చిమాసియా యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో అంతుచిక్కడం లేదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. అయితే ఈ యుద్ధం వల్ల ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతున్నా అగ్రరాజ్యం అమెరికా పట్టించుకోవడం లేదు. అమెరికా షరతులకు లొంగేది లేదని ఇరాన్ కరాఖండిగా చెప్పడంతో ఎటు వెళుతుందో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. పరిస్థితి ఇలాగే ఉంటే పశ్చిమాసియా సంక్షోభంతో ప్రపంచంలో తలెత్తే ఆర్థిక సమస్యల గురించి చర్చ మొదలైంది. నెల రోజులు దాటిన యుద్ధంతో చమురు నుంచి ఆహారం వరకు ప్రభావితం అవుతున్నాయి. అమెరికాకు మంగళవారం నాటి వరకు 36 బిలియన్ డాలర్లకు పైగా నష్టం జరిగింది. ప్రతి సెకనుకు 11,574 డాలర్లు ఖర్చు అవుతున్నాయి. ట్రంప్‌కు వ్యతిరేకంగా అమెరికాలో గడచిన తొమ్మిది నెలల్లో మూడుసార్లు అక్కడి కార్మికవర్గం ప్రదర్శనలు చేశారు. ఎవరినైనా అదుపులోకి తెచ్చుకోవాలంటే అంతర్జాతీయ సూత్రాలను పక్కన పెట్టు, జనం మీద బాంబులు వేసి చంపు, దేశాలను నాశనం చేయి,

2లో..

## కాంగ్రెస్ 'యువరాజు'కు వందోసారి కూడా ఓటమి తప్పదు: ప్రధాని మోదీ



అస్సాంలో భాజపా మూడోసారి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

## ఏపీకి శాశ్వత రాజధానిగా అమరావతి:

### ఎంపీ పురందేశ్వరి



2లో..

## రేషన్ కార్డుల తొలగింపు దుర్మార్గపు చర్య

- 5లక్షలు ఇచ్చామని చెప్పి 15లక్షలు తొలగించే కుట్ర
- ప్రభుత్వ తీఈరుపై మండిపడ్డ జాగృతి అధ్యక్షురాలు కవిత



రాష్ట్రంలో పేదలను రేవంత్ రెడ్డి సర్కార్ వేధిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో పేదలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రేషన్ కార్డుల ఏరివేత అనే దుర్మార్గపు చర్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు.

2లో..

## మోదీ, పినరయి విజయన్‌కు తేడా లేదు: సీఎం రేవంత్

తిరువనంతపురం: ప్రధాని మోదీ, కేరళ సీఎం పినరయి విజయన్‌కు తేడా ఏమీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేరళ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముట్టతారలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. "కేరళ ప్రజలు తెలివైనవారు, విద్యావంతులు. ఇక్కడి ప్రజలు మతతత్వ శక్తులను అనుమతించరు. అలాంటి వారు అధికారంలోకి రాకుండా లక్ష్మణరేఖ గీశారు. కేరళకు భవిష్యత్తు లేకుండా చేయాలని మోదీ, పినరయి విజయన్ చూస్తున్నారు. కేరళలో కాంగ్రెస్ మిత్రపక్షాలు గెలవకూడదని ప్రయత్నిస్తున్నారు. భాజపా ఓటు బ్యాంకు పినరయికి బదిలీ అయ్యేలా చేస్తున్నారు. ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలి" అని రేవంత్ కోరారు.



## ఇది అమరావతి విజయం..

### ఏపీ అభివృద్ధిని ఆపలేరు: నారా లోకేశ్



అమరావతి: అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలపడంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. 'నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్– నా రాజధాని అమరావతి' అని ఐదు కోట్ల ఆంధ్రులు గర్వంగా నినదించే చరిత్రాత్మక రోజుకు పార్లమెంటు వేదిక కావడం సంతోషంగా ఉందని చెప్పారు.

2లో..

## నేటి నుంచి భూభారతి అమలు

- ఐదు మండలాల్లో ప్రయోగాత్మకం
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



## పులి సంచరిస్తోందని తెలియక..

### చిక్కుకున్న 50 మంది సందర్శకులు




## అమరావతి బిల్లుకు లోక్‌సభలో ఆమోదం..

### స్వాగతించిన మంత్రి పొన్నం



- ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లు.. లోక్‌సభలో ఆమోదం పొందడాన్ని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు.

## కాజీపేట కేంద్రంగా నూతన రైల్వే డివిజన్ ఇవ్వాలి.



# సంపాదకీయం

## గ్రీన్‌హంట్ నుంచి కగార్ దాకా...

‘ఈ దుర్మార్గమైన వ్యవస్థను కూలద్రోయాల్సిందే సార్.. నేను కూడా అన్నలతో కలిసి పనిచేయాలనుకుంటున్నాను..’ అని ఇంజనీరింగ్ చదువుతున్న శ్రీనివాస్ అనే 20 ఏళ్ల యువకుడు 1990లో చెప్పాడు. నేను ఆశ్చర్యపోయాను. ‘నీకు నక్సలైట్ల గురించి ఏమి తెలుసని వారితో కలిసి పనిచేయాలనుకుంటున్నావు? ముందు బాగా అధ్యయనం చేయి, పుస్తకాలు చదువు.. వారి సిద్ధాంతం పట్ల అవగాహన వస్తే నీకు నచ్చినట్లే చేయి’ అని నచ్చజెప్పాను. అతడికి నా మాటలు రుచించినట్లు లేదు. తర్వాత కలవడం మానేశాడు. ఒకటి రెండు చోట్ల రచయితల సమావేశాలలో, బంధుమిత్రుల ఇళ్లలో తటస్థించేవాడు కానీ, నాతో పొడిపొడిగా మాట్లాడేవాడు. ఒక రోజు హైదరాబాద్‌లో నేను పని చేస్తున్న దినపత్రిక కార్యాలయానికి వచ్చాడు. గడ్డం పెంచుకుని మాసిపోయిన దుస్తులతో కనిపించాడు. ‘నేను ఇప్పుడు అజ్ఞాతంలో ఉన్నాను. మురికివాడల్లో పనిచేస్తున్నాను. ఈ ప్రెస్ రిలీజ్ పూర్తిగా అచ్చుకావాలి’ అని గుసగుసగా మాట్లాడి మాయమయ్యాడు. ఆ తర్వాత కొద్ది రోజులకు నేను ఢిల్లీ వచ్చాను. ఒక ఏడాది తర్వాత సెలవుపై హైదరాబాద్ వచ్చే సరికి బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శ్రీనివాస్ సంస్మరణ సభ జరుగుతోంది. హైదరాబాద్ పొలిమేరల్లోనే అతడి ఎన్‌కౌంటర్ జరిగింది. శ్రీనివాస్ గురించి ప్రముఖ విప్లవ రచయితలు ఆవేదనతో, ఆవేశంగా మాట్లాడారు. అతడు రాసినవన్నీ పుస్తకంగా అచ్చేసి ఆవిష్కరించారు. ఒక్కగానొక్క కొడుకును కోల్పోయిన అతడి తల్లిదండ్రులు ప్రెస్‌క్లబ్‌లో ఒక మూలన కూర్చుని మౌనంగా రోదిస్తున్నారు.

శ్రీనివాస్ మాదిరే 1975లో కృష్ణా జిల్లా నుంచి గరికపర్రుకు చెందిన సూరపనేని జనార్దన్ వరంగల్ రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీలో నాలుగో సంవత్సరం చదువుతూ మాయమై, గిరాయిపల్లి అడవుల్లో ఎన్‌కౌంటర్‌కు గురయ్యాడు. ఇలాంటి ఎందరో విద్యాధికులు, యువతీ యువకులు ఆకస్మికంగా నక్సలైట్లుగా మారి ప్రాణాలు కోల్పోయారు. అమర్ రహే నినాదాలతో గోడలు నిండిపోవడం, అమరత్వాన్ని కీర్తిస్తూ కవిత్వం రాయడం మామూలైపోయింది. చాలాకాలం వరకూ, ఎక్కడైనా అన్యాయాలు జరిగితే నక్సలైట్లు ఆదుకుంటారని అనుకునే సామాన్య జనం ఉండేవారు. అందుకే 1983లో ఎన్టీఆర్ నర్సంపేట, ములుగు ప్రాంతాల్లో తిరిగినప్పుడు ‘నక్సలైట్లే దేశభక్తులు’ అన్నారు. కానీ రెండేళ్లలోనే ఆయన వైఖరి మారిపోయింది. నినాదాలివ్వడం వేరు, ప్రభుత్వాన్ని నడపడం వేరు. గద్దర్, వంగపండు లాంటి గాయకులు పాడే పాటలు, విప్లవ రచయితల కవితలు, ఉపన్యాసాలు ఒకప్పుడు తెలుగు ప్రాంతాలను ఉర్రూతలూగించేవి. ఈ వెల్లువలో పవన్ కల్యాణ్ లాంటి సినిమా నటుడు కూడా అన్నల్లో చేరాలనుకున్నారని, ఆయనను చిరంజీవి వారించారని ఎంత మందికి తెలుసు? వివిధ పార్టీల్లో ఉన్న పలువురు రాజకీయ నాయకులకు నక్సల్ నేపథ్యం ఉన్న విషయం సత్యదూరం కాదు.

ఆర్థిక సంస్కరణల తర్వాత ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పులు వచ్చాయి. సహజంగానే నక్సలైట్లు ప్రతిపాదించే ఆర్థిక నమూనాను సంస్కరణల అనంతరం భారతదేశం అవలంబించిన ఆర్థిక నమూనా తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. మొదట్లో నక్సలైట్ల హింసాకాండ గురించి పార్లమెంట్‌లో ప్రశ్నలు వచ్చినప్పుడు ‘శాంతి భద్రతలు రాష్ట్ర ప్రభుత్వ పరిధికి సంబంధించిన అంశం’ అని కేంద్ర హోంమంత్రి సమాధానం చెప్పేవారు. అయితే ఆర్థిక సంస్కరణలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కలిసికట్టుగా పనిచేసేందుకు పురిగొల్పాయి. ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టిన పీవీ నరసింహారావు నక్సలైట్ సమస్యను ఆర్థిక, సామాజిక సమస్యగా భావించారు. ఆయన తరువాయి ప్రధానమంత్రులు అలా భావించలేదు. ఆర్థిక సంస్కరణల ఫలితంగా ఉపరితలంలోనే కాదు, పునాదిలో కూడా మార్పులు వచ్చాయి. ఈ మార్పుల మూలంగా నక్సలైట్ ఉద్యమం అడవులకు పరిమితమవుతూ, తన అస్తిత్వాన్ని కోల్పోయే పరిస్థితి వస్తుందని గ్రహించే నాటికే చాలా ఆలస్యం జరిగింది. ‘ఏ ప్రజల పేరిటనైతే ఒక పంథాను అవలంబిస్తున్నారో, ఆ ప్రజలకు ఆ పంథా పట్ల ఆమోదం ఉన్నదా, అసలు అవగాహన ఉన్నదా, ఆ పంథాను అమలు చేసే క్రమంలో చేస్తున్న హాని, తీస్తున్న ప్రాణాలు, తెస్తున్న నిర్బంధం విప్లవానికి అనివార్యమా..?’ అని పౌరహక్కుల మేధావి బాలగోపాల్ 1998లోనే ప్రశ్నించారు. 2026లో లొంగిపోయిన సీనియర్ మావోయిస్టు నేత మల్లోజుల వేణుగోపాలరావు కూడా అదే అన్నారు. మావోయిస్టు ఉద్యమం తన స్వయం కృతాపరాధాల వల్ల తప్పుల వల్ల సామాజిక పునాది కోల్పోయిందని, తమదొక విఫల ప్రయోగమని, కొన్ని దశాబ్దాలు ఆ ఉద్యమంలో పనిచేసిన తర్వాత ఆయన చెప్పడం ఆశ్చర్యకరం. ఈ విఫల ప్రయోగానికి సంకేతాలు నక్సలైట్ ఉద్యమ సహ వ్యవస్థాపకుడైన కానూ సన్యాల్ ఆత్మకథలో కూడా ఉన్నాయి.

ఆసక్తికరమైన విషయం ఏమంటే ఆర్థిక సంస్కరణలు తీవ్రతరం అవుతున్న రోజుల్లోనే 2000 సంవత్సరంలో మావోయిస్టులు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీని స్థాపించారు. 2003లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును హతమార్చే ప్రయత్నం చేశారు. ఈ శతాబ్ది మొదటి దశకంలో అనేక మంది పోలీసులు నక్సల్స్ దాడుల్లో మరణించారు. 2009లో హోంమంత్రి చిదంబరం సారథ్యంలో ఆపరేషన్ గ్రీన్‌హంట్ ప్రారంభమైంది. నక్సలిజం భారతదేశానికి అత్యంత ప్రమాదకరమైన అంతర్గత ముప్పుగా నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ అభివర్ణించిన తర్వాత 2010లో నక్సల్స్ నేతలు చెరుకూరి ఆజాద్, 2011లో కిషన్‌జీల ఎన్‌కౌంటర్ జరిగింది.

2011 డిసెంబర్‌లో ఒక రోజు పార్లమెంట్ సెంట్రల్ హాలులో అప్పటి కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి జైరాం రమేశ్‌తో మాట్లాడుతుండగా ఆపరేషన్ గ్రీన్‌హంట్ ప్రస్తావన వచ్చింది. ‘కేంద్ర స్థాయిలో చర్చలు జరిపే ఆలోచన ఏమైనా ఉన్నదా?’ అని నేను అడిగాను. ‘ఎవరున్నారు చర్చలు జరపడానికి?’ అని ఆయన ఎదురు ప్రశ్నించారు. ఆ రోజుల్లో విప్లవ రచయిత వరవరరావు ఢిల్లీలోనే తలదాచుకుంటున్న విషయాన్ని నేను వెల్లడించాను. ‘ఆయనతో చర్చించడానికి సిద్ధమే’ అని జైరాం అన్నారు. అందుకు చిదంబరం అనుమతి కూడా తీసుకున్నారు.

## ఏపీకి శాశ్వత రాజధానిగా అమరావతి:

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి శాశ్వత రాజధానిగా ఉంటుందని భాజపా ఎంపీ పురందేశ్వరి అన్నారు. లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా నిర్వహించిన చర్చలో ఆమె మాట్లాడారు.

“ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన ప్రక్రియ అరాచకంగా జరిగింది. ఆనాడు చర్చ లేకుండానే రాష్ట్ర విభజన చేశారు. పార్లమెంట్‌లో లైట్లు, కెమెరాలు ఆపి బిల్లు పాస్ చేశారు. చట్టాన్ని గౌరవించి విభజనను ప్రజలు అంగీకరించారు. ఆ తర్వాత ఏపీకి రాజధాని అవసరం వచ్చింది. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ పాలన ప్రారంభమైంది. విభజన ఆగ్రహం నుంచి రాజధాని అమరావతి పుట్టింది. రాజధానికి 29వేల మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి భూములిచ్చారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక అమరావతి భవితవ్యం అంధకారంలో పడింది. త్యాగం చేసిన రైతుల పట్ల గత ప్రభుత్వం అమానుషంగా ప్రవర్తించింది” అని పురందేశ్వరి అన్నారు.

## ఇది అమరావతి విజయం..

మొదటిపేజీ తరువాయి

“ఒకే రాష్ట్రం– ఒకే రాజధాని నినాదంతో, అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో.. రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ ఏపీ అసెంబ్లీ ఇటీవల ఏకగ్రీవ తీర్మానం చేసింది. తాజాగా అమరావతికి చట్టబద్ధత బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి, ఆమోదించడం కోట్లాది ప్రజలు గర్వించదగ్గ సందర్భం. కేంద్ర ప్రభుత్వానికి, మద్దతుగా నిలిచిన పార్టీలకు కృతజ్ఞతలు. ఇది ఐదుకోట్ల ఆంధ్రుల ఆకాంక్ష. ఇది అమరావతి విజయం.. ఏపీ ప్రజల విజయం.. రైతుల త్యాగాలకు లభించిన దైవ ఆశీస్సులు.. శాంతియుత పోరాట ఫలితం” అని మంత్రి లోకేశ్ ‘ఎక్స్’ వేదికగా పోస్టు చేశారు.

ఆ చర్చ చూస్తుంటే.. రోమాలు నిక్కబొడుచుకున్నాయ్

“అమరావతికి చట్టబద్ధత బిల్లుపై పార్లమెంటులో జరిగిన చర్చను టీవీలో వీక్షించాను. ఇది ఉత్కంఠ రేపింది. అమరావతి చరిత్ర, సంస్కృతి, ఆవశ్యకతను సభ్యులు వివరిస్తుంటే.. ఒక ఆంధ్రుడిగా రోమాలు నిక్కబొడుచుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం, దేశంలోని వివిధ పార్టీలు మద్దతుగా నిలవడం ఐదుకోట్ల ఆంధ్ర ప్రజల ఆకాంక్షకు అద్దం పట్టింది. ఈ చర్చలో పాల్గొనకుండా వైకాపా సభ్యులు వాకౌట్ చేయడం వారి ద్రోహబుద్ధికి నిదర్శనం. జగన్ ఎన్ని జన్మలెత్తినా అమరావతిలో ఒక్క ఇటుకనూ తాకలేరు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధినీ ఆపలేరు” అని పేర్కొన్నారు.

## పులి సంచరిస్తోందని తెలియక.. చిక్కుకున్న 50 మంది సందర్శకులు

మొదటిపేజీ తరువాయి

దేవీపట్నం మండలం రామదుర్గం కొండల్లో పెద్ద పులి సంచారం కలకలం రేపుతోంది. ఈ విషయం తెలియక.. రాజానగరం మండలానికి చెందిన సుమారు 50 మంది సందర్శకులు ఆ ప్రాంతంలో విహారయాత్రకు వెళ్లారు. అక్కడ పులి సంచారంతో సందర్శకులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.

ఈ విషయంపై ఎంపీ పురందేశ్వరి కార్యాలయ సిబ్బంది.. వెంటనే జిల్లా కలెక్టర్, డీఎఫ్‌వోకు సమాచారం అందించారు. దీంతో సందర్శకులను సురక్షితంగా తీసుకొచ్చేందుకు అటవీశాఖ బృందాలు రంగంలోకి దిగాయి. గత 5 రోజులుగా దేవీపట్నం మండలం గోదావరి తీరంలోనే పులి తిరుగుతోంది. దీనిపై ఎప్పటికప్పుడు అటవీ శాఖ అధికారులు సమాచారం అందిస్తున్నారు. అయితే, ఈ విషయం తెలుసుకోకుండా సందర్శకులు రామదుర్గం కొండకు వెళ్లి చిక్కుకుపోయారు.

## కాంగ్రెస్ ‘యువరాజు’కు వందోసారి కూడా ఓటమి తప్పదు: ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

అస్సాంలో భాజపా మూడోసారి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ని ఉద్దేశిస్తూ.. ‘ఆ పార్టీ యువరాజుకు వందోసారి కూడా ఓటమి తప్పదు’ అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మోదీ అస్సాంలో పర్యటించారు. ఈ సందర్భంగా గోగముఖ్‌లో జరిగిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు.

‘అస్సాం మాజీ సీఎం సర్బానంద సోనోవాల్ నాయకత్వంలో, ప్రస్తుత సీఎం హిమంత బిశ్వశర్మ నాయకత్వంలో రాష్ట్రం చాలా అభివృద్ధి చెందింది. ఈసారి కూడా ఎన్డీయే ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టడం ఖాయం. అలాగే కాంగ్రెస్ కూడా వరుసగా మూడోసారి ఓటమి చవిచూడాల్సి వస్తుంది. ఆ పార్టీ యువరాజుకు వందోసారి కూడా ఓటమి తప్పదు’ అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కాంగ్రెస్ (జశీఅస్త్రతీవంం) విభజన విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా మంగళవారం భాజపా విడుదల చేసిన మ్యానిఫెస్టో గురించి ప్రధాని ప్రస్తావించారు. అస్సాంలో ఉమ్మడి పౌర స్మృతి ని అమలుచేస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆదివాసీల హక్కులను కాపాడతామన్నారు.

తేయాకు తోటలో మోదీ సెల్ఫీ

అంతకుముందు దిబ్రుగఢ్ జిల్లాలోని ఒక తేయాకు తోటను ప్రధాని మోదీ సందర్శించారు. అక్కడి మహిళా కార్మికులతో కలిసి తేయాకు ఆకులను కోశారు. వారితో సెల్ఫీలు కూడా దిగారు. ఈ ఫొటోలను మోదీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు.

## ట్రంప్ చితిమంటల్లో ప్రపంచం విలవిల

మొదటిపేజీ తరువాయి

అప్పుడు జనం నిరాశతో లొంగిపోతారనే అమెరికా అనుసరిస్తున్న విధానం ప్రపంచ దేశాలకు గుదిబండగా మారాయి. అమెరికా అడుగుజాడల్లో నడుస్తున్న ఇజ్రాయిల్ కూడా రెచ్చిపోవడం దారుణం. ఇదే క్రమంలో భారత ఆర్థిక వ్యవస్థ దిగజారుతుండటం ఆందోళనకరం. మన ఆర్థిక వ్యవస్థ త్వరలోనే ఐదు ట్రిలియన్ డాలర్ల మైలురాయిని చేరుకుంటుందన్న మోడీ లక్ష్యానికి గండిపడినట్లే. ఎందుకంటే మన ఆర్థిక వ్యవస్థ కూడా ప్రపంచ దేశాల మీద ఆధారపడి నడుస్తోంది. దీనికితోడు చమురు దిగుమతులపై ప్రభావం కారణంగా దేశంలో ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా తయారయ్యింది. చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ 95కి పడిపోయింది. నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చేనాటికి 2013లో డాలర్‌తో రూపాయి విలువ పోలిస్తే 62గా ఉండేది. రూపాయి విలువ అత్యంత ప్రమాదకర స్థాయికి చేరిందని అప్పట్లో నిర్మలా సీతారామన్, మోడీ విమర్శించారు. ఇప్పుడు అంతా బాగుందని పార్లమెంట్ సాక్షిగా ఆర్థిక మంత్రి ప్రకటించడం విడ్డూరం. డాలర్ పడిపోతున్న సమయంలో సైతం రూపాయి విలువ దిగజారడం, ఆసియా లోనే అత్యంత అధ్వాన స్థితికి చేరుకోవడం కేంద్రం వైఫల్యాన్ని చాటిచెప్పేదే. పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావంతో ఆర్థిక సూచీల వృద్ధి మందగించిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ తన తాజా నివేదికలో ప్రకటించింది. వాస్తవానికి యుద్ధం ప్రారంభానికి ముందే మన ఆర్థిక వ్యవస్థ ఆందోళనకర స్థితిలో ఉంది. దేశీయ ముడి చమురు పరిశ్రమ గత 24 నెలల్లో 20 నెలలు కుంచించుకుపోయింది. ప్రస్తుత ఎల్‌పిజి, పెట్రో ఉత్పత్తుల సంక్షోభానికి, తద్వారా ఆర్థిక రంగానికి ముప్పుగా పరిణమించిందనేది నిర్వివాదాంశం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రెండంకెల స్థాయిలో క్షీణిస్తున్నాయి. ఎగుమతులు గత కొన్ని నెలలుగా 5 శాతం నుండి 7 శాతం ప్రతికూల వృద్ధిని నమోదు చేస్తున్నాయి.సరుకుల ఎగుమతులు 0.8 శాతం పతనమై 36.61 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. పశ్చిమాసియా సంక్షోభం, అమెరికా విధిస్తున్న కొత్త టారిఫ్‌లు భారత తయారీ రంగానికి, ముఖ్యంగా ఐటి, ఫార్మా ఎగుమతులకు గొడ్డలి పెట్టుగా మారాయి. ఉత్పత్తికి డిమాండ్ తగ్గిపోయిందని ఈ గణాంకాలన్నీ చెబుతూనే ఉన్నాయి. కేంద్రం చెబుతున్నట్టు 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని చేరుకోవాలంటే దేశ జిడిపి కనీసం 8 నుండి 9 శాతం స్థిరమైన వృద్ధిని నమోదు చేయాలి. వాస్తవంగా 5 శాతానికి మించదనేది నిపుణుల వాదనగా ఉంది. స్టాక్ మార్కెట్‌కు ఈ యేడాది ’బ్లాక్ ఇయర్’గానే మిగిలిపోయింది. లక్షల కోట్ల సంపద ఆవిరైంది. విదేశీ పెట్టుబడిదారులు గత ఏడాది కాలంలో రూ.1.80 లక్షల కోట్ల నిధులను వెనక్కి తీసుకోవడం మార్కెట్లను అగాథంలోకి నెట్టేసింది. పశ్చిమాసియాలో అమెరికా– ఇజ్రాయిల్ రుద్దిన యుద్ధం మనదేశాన్ని గణనీయంగా దెబ్బతీసింది.ద్రవ్యోల్బణం, నిరుద్యోగం సామాన్యుల జీవితాలను అల్లకల్లోలం చేస్తున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం 3.2 శాతానికి ఎగిసి 10 నెలల గరిష్ట స్థాయికి చేరుకోవడం ప్రమాద ఘంటికగా చూడాలి. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ విద్యావంతులకు సరిపడా ఉద్యోగాలను సృష్టించలేక పోతోంది. ప్రభుత్వ విధానాలు కొన్ని కార్పొరేట్ సంస్థల లాభాలకూ, కుబేరుల సంపద పెరుగుదలకూ ఉపయోగపడుతున్నాయి. అసమానతలు తీవ్రమవుతున్నాయి. సామాన్యులు, మధ్యతరగతి వర్గాలు దారిద్య్రంలోకి నెట్టబడుతున్నారు. ప్రజల కొనుగోలు శక్తి పడిపోవడం, చిన్న పరిశ్రమలు కునారిల్లడం ఇందుకు నిదర్శనం. వాస్తవ సమస్యలను గుర్తించి పరిష్కరించినప్పుడే దేశానికి నిజమైన ఆర్థిక పురోగతి సాధ్యం. ఇరాన్‌పై దాడుల తరువాత అనేక దేశాల్లో స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. వాటి విలువ ఎంత అన్నది స్పష్టంగా చెప్పలేము. మన దేశంలో రూ.51 లక్షల కోట్లు నష్టపోయినట్లు అంచనా, ఇంకా పతనం కొనసాగితే నష్టాలు పెరుగుతాయి. ఈ ఏడాది చివరి నాటికి అమెరికా మాంద్యంలోకి వెళ్లేందుకు 37 శాతం అవకాశాలున్నట్లు పోలీ మార్కెట్ అంచనా వేసింది. కార్పొరేట్ కంపెనీలు పెరిగిన ఖర్చులను వినియోగదారుల మీద మోపితే ద్రవ్యోల్బణం పెరుగు తుంది, పెట్టుబడులు పెట్టేవారు ఆచితూచి అడుగేస్తారు, నియామకాలు తగ్గిపోతాయి. పశ్చిమాసియా సంక్షోభాన్ని ట్రంప్ ఎలా ముగిస్తాడో తెలియదు. స్వస్థి పలకటం అనివార్యం, అయితే అది అమెరికా నిర్దేశించినట్లు కాదు. ఇప్పుడు ఇరాన్ తన షరతులను ముందుకు తెస్తున్నది, ఇది ట్రంప్ కలలో కూడా ఊహించి ఉండదు.

## అమరావతి బిల్లుకు లోక్‌సభలో ఆమోదం..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లు.. లోక్‌సభలో ఆమోదం పొందడాన్ని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. ఏపీ ప్రజలకు అభినందనలు తెలిపారు. తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలను కూడా వెంటనే అమలు చేయాలని కేంద్రానికి డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ఇచ్చిన హామీల అమలులో కేంద్రం వివక్ష చూపుతోందని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. “బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం వంటి హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు వంటి అంశాల్లో కూడా కేంద్రం మాట తప్పింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ విభజన చట్టంలో పొందుపరిచిన అన్ని హామీలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి” అని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు.

## రేషన్ కార్డుల తొలగింపు దుర్మార్గపు చర్య

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత సీరియస్ అయ్యారు. పేదలకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహించారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని కవిత విమర్శించారు. 5 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకుంటూ.. మరోవైపు 15 లక్షల కార్డులు తొలగించే ప్రయత్నం జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ఐటీ రిటర్న్ ఫైల్ చేయడం, ప్రైవేట్ ఉద్యోగాలు చేయడం వంటి కారణాలతో కార్డులు తీసేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఉపయోగపడే రేషన్ కార్డుల విషయంలో ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవుపలికారు. కొండగట్టు చలువ పందిళ్ల ప్రమాదంపైనా కవిత స్పందించారు. పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. కొండగట్టు అంజన్న ఆలయంలో చలువ పందిళ్లు కూలి 15 మంది గాయపడడంపై విచారం వ్యక్తం చేశారు. హనుమాన్ చిన్న జయంతి వేడుకల కోసం నాసిరకం పందిళ్లు వేయడంతోనే ప్రమాదం జరిగిందని కవిత ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఉత్సవాల సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గాయపడిన భక్తులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలన్నారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## నేటి నుంచి భూభారతి అమలు

మొదటిపేజీ తరువాయి



తెలంగాణలో భూ వివాదాలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది . ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి సేవలు అమలు చేయనుంది. ప్రయోగాత్మకంగా 5 మండలాల్లో పోర్టల్ ప్రారంభం కానుంది. ఖమ్మం జిల్లా కూసుమంచి, భద్రాద్రి జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి,నారాయణపేట జిల్లా కోస్గి మండలాల్లో భూభారతి అమలు సేవలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పోర్టల్ ప్రారంభంపై బుధవారం అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రివ్యూ నిర్వహించారు . ఈ సందర్భంగా భూభారతితో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో వచ్చే ఫలితాలను బట్టి అవసరమైన మార్పులు చేసి, రెండో దశలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు. ఎన్నికల హామీ మేరకు భూభారతి చట్టాన్ని తెచ్చామని, వ్యవసాయ భూముల క్రయవిక్రయాల సమయంలో సర్వే మ్యాపును జతపరిచే నిబంధనను కూడా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతీ సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలోనే భూధార్ నంబర్‌ను కేటాయించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఇప్పటికే నక్ష లేని ఐదు గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసి, భూధార్ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఒక్క క్లిక్‌తో రైతుల భూములకు సంబంధించిన పూర్తి సమాచారం లభించేలా పోర్టల్‌ను రూపొందించామని, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ ద్వారా లాగిన్ అయ్యి వివరాలు పొందవచ్చని చెప్పారు. ధరణిలో 36 మాడ్యూల్స్ ఉండగా.. వాటి గందరగోళానికి చెక్?పెడుతూ భూభారతిలో అన్నింటినీ ఒకే చాప్టర్ కిందకు తీసుకువచ్చినట్లు స్పష్టం చేశారు.

## కాజీపేట కేంద్రంగా నూతన రైల్వే డివిజన్ ఇవ్వాలి.

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: తెలంగాణలోని కాజీపేట కేంద్రంగా నూతన రైల్వే డివిజన్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాశారు. ఈ లేఖను బీఆర్ఎస్ ఎంపీల బృందం దిల్లీలో కేంద్ర మంత్రికి అందించింది.“దక్షిణ మధ్య రైల్వేలోని సికింద్రాబాద్ డివిజన్‌పై పనిభారం విపరీతంగా పెరిగింది. ప్రస్తుతం సికింద్రాబాద్ డివిజన్ ట్రాక్ పరిధి 2,755 కిలోమీటర్లుగా ఉంది. రాబోయే రోజుల్లో వాడి– రాయచూర్, విష్ణుపురం– బీబీనగర్ డబ్లింగ్ పనులు పూర్తయితే.. అది దాదాపు 3,150 కిలోమీటర్లకు చేరుకుంటుంది. భారతీయ రైల్వేల పరిపాలనా ప్రమాణాల ప్రకారం ఒక డివిజన్‌కు ఉండాల్సిన పరిమితి కంటే ఇది చాలా ఎక్కువ.

ఎక్కువ కిలోమీటర్లు, పనిభారం ఉన్నందున సికింద్రాబాద్ డివిజన్ నిర్వహణ అత్యంత సంక్లిష్టంగా మారింది. ఇది రైళ్ల రాకపోకలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో కాజీపేట కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయడం.. పరిపాలనా సౌలభ్యం, కార్యకలాపాల రీత్యా అత్యంత అవసరం. దీంతో ఉత్తర, తూర్పు తెలంగాణ ప్రాంతాల్లో రైల్వే సేవలు మెరుగుపడటమే కాకుండా, సమతుల్య ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుంది” అని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు. ఈ విజ్ఞప్తికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎంపీలు తెలిపారు.

# చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించండి.

**- సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని.**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 2 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

అన్ని అర్హతలు కలిగిన చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు లేఖ రాశారు. ఉమ్మడి రంగల్ జిల్లాలోని చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, ధూల్మిట్ట మండలాలతో చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు గత 10 సంవత్సరాల నుంచి జేఏసీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో నూతన మండలాలు ఏర్పాటు చేసిన సందర్భంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు అన్ని అర్హతలు కలిగి



ఉన్నప్పటికీ చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయలేదు. శాసనసభఎన్నికల సందర్భంగా జనగామలో జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తమరు చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఈ ప్రాంతానికి చెందిన ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్ళడానికి దాదాపు 35 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సివస్తుంది. అసెంబ్లీ నియోజకవర్గం జనగామ, ఎంపీ భువనగిరి, జిల్లా కేంద్రం సిద్ధిపేట ఇలా వివిధ ప్రాంతాలకు అశాస్త్రీయంగా విడదీయడంతో ఈ ప్రాంత ప్రజలు పనుల కోసం వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. చేర్యాల ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూళిమిట్ట మండలాలను కలుపుకొని చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాల్సిందిగా సీపీఐ పార్టీ పక్షాన తమరిని ప్రత్యేకంగా కోరుతున్నామని పేర్కొన్నారు. చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఆకాంక్ష ఆవశ్యకతను గుర్తించిన సీపీఐ ఎమ్మెల్యే సాంబశివరావు వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రెవెన్యూ శాఖ మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్లినందుకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్, చేర్యాల మండల సమితి, జేఏసీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో గ్రామాల అభివృద్ధి.

**- ఆకునూరు సర్పంచ్ కొమ్ము రవి.**
**- పలు అభివృద్ధి పనులకు పాలకవర్గం తీర్మానాలు.**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 2 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ముఖ్యమంత్రి రేవంత్ నేతృతంలో రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడుతుందని సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం మేజర్ గ్రామపంచాయతీ ఆకునూరు సర్పంచ్ కొమ్మురవి అన్నారు. 99రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామ సభకు సర్పంచ్ అధ్యక్షతన వహించి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ఇండ్లు లేని నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుందని, మహిళలకు వడ్డీ లేని రుణాలు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించి ప్రజల ఇంటిలో వెలుగులు నింపుతుందని, రైతు రుణమాఫీ, రైతు భరోసా, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గ్రామాభివృద్ధి కోసం ఆకునూరు నుంచి అర్జున్ పట్ల వరకు రోడ్డు మంజూరు చేయాలని, ఇంకేంటిది గ్రామపంచాయతీ నుండి బీజర్ చివరస్ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, డ్రైనేజీ మురికి కాలువల నిర్మాణం సిసి రోడ్లు, ఓపెన్ జిమ్, సింగల్ ఫేస్ మోటర్లు ఏర్పటు చేయాలని పలు అభివృద్ధి పనులపై తీర్మానాలు చేసినట్లు తెలిపారు. గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి కరిమోద్దీన్, ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్, వార్డు సభ్యులు నూనె శేఖర్, అందె లక్ష్మి, సూర అనిత, జూపల్లి కార్తీక్ రెడ్డి, తాటికొండ శేఖర్ యాదవ్, ఎండి హైమద్, భూమని భాస్కర్, గణపురం బాలనరసమ్మ, సుంచు హేమ, మంతపురి భాగ్యలక్ష్మి, స్వర్గం రాజేష్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.





# రసులాబాద్ గ్రామంలో గ్రామ సభ.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 2 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

కొమురవెల్లి మండలం రసులాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ ఆధ్వర్యంలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక "కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండున్నర సంవత్సరాల ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాల గురించి స్పెషల్ ఆఫీసర్ ఏపిఎం ప్రజలకు తెలియజేయడం జరిగింది. ప్రజలందరూ గ్రామసభలో మాకు ఆరోగ్యారెంటీలో ఉచిత కరెంటు రావట్లేదని మరియు వంట గ్యాస్ సబ్సిడీ రావట్లేదని రైతుబంధు కూడా అందరికీ రాలేదని అర్హులైన వారికి ఇందిరమ్మ




ఇల్లు కూడా రాలేదని ఒక ఉచిత బస్సు తప్ప ఇప్పటివరకు ఇచ్చిన హామీలు అరకొరగా అమలు చేసిరని ప్రజలు అధికారులను అడగడం జరిగింది. అధికారులు వెంటనే స్పందించి సంక్షేమ పథకాలకు అర్హులైన వారందరికీ అందేలాగా చూస్తామని గ్రామ ప్రజలకు చెప్పడం జరిగింది. మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన వారు ఉంటే మరొకసారి గ్రామపంచాయతీ సెక్రటరీ కి అప్లికేషన్ ఇవ్వాలని చెప్పడం జరిగింది .సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇచ్చే పథకాలను అందేలాగా కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. మరియు మా గ్రామానికి మహిళా భవనం మంజూరు కానందున మాకు మహిళా భవనం కూడా మంజూరు చేయాలని స్పెషల్ ఆఫీసర్ ఏ పి ఎం ని కోరడం జరిగింది. గ్రామ ప్రజలందరూ వారి సమస్యలు ఏమన్నా ఉంటే గ్రామపంచాయతీ దగ్గర తెలియజేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుదర్శన్ వివిధ శాఖల అధికారులు మరియు మాజీ సర్పంచ్ స్వామి గౌడ్ వార్డు సభ్యులు మల్లేశం రాధిక లక్ష్మి పరశురాములు శ్రీకాంత్ గ్రామ ప్రజలు మహిళలు యువకులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ రసభాస

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 2 గంభిరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన గ్రామసభ రాజకీయ సెగలతో అట్టుడికింది. '99 రోజుల ప్రజా ప్రణాళిక'లో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏర్పాటు చేసిన ఈ సభ, కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ నాయకుల మధ్య ఆధిపత్య పోరుకు వేదికైంది. ఇరువర్గాలు పరస్పర ఆరోపణలు, తోపులాటలకు దిగడంతో సభలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.?సభ ప్రారంభమైన కొద్దిసేపటికే 'సెస్'ను ఎన్పీడీసీఎల్ లో విలీనం చేయవద్దంటూ సెస్ డైరెక్టర్ నారాయణరావు ప్రసంగించడం వివాదానికి కేంద్రబిందువైంది. దీనిపై కాంగ్రెస్ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, సభను నిర్దేశించిన ఎజెండా ప్రకారమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాల కోసమే తాము మాట్లాడుతున్నామని బీఆర్ఎస్ నాయకులు మద్దతుగా నిలవడంతో ఇరువర్గాల మధ్య గందరగోళం మొదలైంది.పరిస్థితి తీవ్రమవ్వడంతో స్పెషల్ ఆఫీసర్ రంగంలోకి దిగి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ఎజెండాలో ఉన్న అంశాలు పూర్తయిన తర్వాతే ఇతర తీర్మానాలపై చర్చిస్తామని హామీ ఇవ్వడంతో నాయకులు శాంతించారు.గ్రామంలో పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తారని బీఆర్ఎస్



నాయకులు ప్రశ్నించగా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పనులు నత్తనడకన సాగాయని కాంగ్రెస్ నాయకులు ప్రత్యారోపణలు చేశారు. ఈ క్రమంలో ఇరు పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు వ్యక్తిగత దూషణలు చేసుకుంటూ తోపులాటకు దిగారు. దీంతో సభలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రజా సమస్యలు చర్చించాల్సిన వేదిక రాజకీయ రణరంగంగా మారడంపై స్థానిక ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.

# ధర్మాజీపేట కు నూతన బస్సు ప్రారంభం.



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 02 అక్బర్పేట్ భూంపల్లి రిపోర్టర్ బాస బాలకిషన్

సిద్దిపేట జిల్లా ధర్మాజీపేట మున్సిపాలిటీ .ప్రజల ప్రయాణ సౌకర్యాల కోసం ఈ రోజు ధర్మాజీపేటకు నూతన బస్సును దుబ్బాక బస్సు డిపో మేనేజర్ దుబ్బాక బస్టాండ్ నుండి ఉదయం ధర్మాజీపేట నుండి చేగుంట మీదుగా జూబ్లీ బస్ స్టేషన్ కు వెళ్తుంది. ధర్మాజీపేట ప్రజలు బస్సు ప్రయాణా సౌకర్యాన్ని వినియోగించుకోగలరు ధర్మాజీపేట సాయిబాబా గుడి నుండి నుండి నూతన బస్సు ప్రారంభ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపాలిటీ 9 వ వార్డు కౌన్సిలర్ వనం రమేష్,

# సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ

**- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక వార్డ్ సభలో సమస్యల వెల్లువ .**



మేకార్తి దినపత్రిక ఎప్రిల్ 02సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ చల్లాపూర్ పరిధిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన వార్డ్ సభలో స్థానిక ప్రజలు పలు కీలక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో 2వ వార్డ్ కౌన్సిలర్ గంబీర్పుర్ కనకరాజు , 3వ వార్డ్ కౌన్సిలర్ కంకణాల ఎల్లవ్వ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మట్ట కిషన్ రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి రమేష్, అగ్రికల్చర్ ఏ ఈ ఓ కవితతో పాటు జెడ్ పీ హెచ్ టి ప్రధాన ఉపాధ్యాయుడు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.సభలో ముఖ్యంగా వార్డులో డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ప్రజలు పేర్కొన్నారు. అలాగే కోతుల బెడద, వీధి కుక్కల సమస్య వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. స్థానిక పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మించాలని, కొత్తగా అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేయాలని ప్రజలు కోరారు.ఇంకా మెప్మ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు విన్నవించారు. ప్రధాన కూడలిలో ఉన్న మద్యం షాపుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు, అలాగే రైతులు యూరియా కొరత సమస్యపై తమ ఆందోళన వ్యక్తం చేస్తూ, సరైన సమయంలో ఎరువు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ప్రజలు తెలిపిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకుంటామనీ హామీ ఇచ్చారు.

# గంభీరావుపేట శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అఖండ జ్యోతికి ప్రత్యేక గుర్తింపు



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 2 గంభిరావుపేట మండల రిపోర్టర్




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాచీన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో చాళుక్యుల కాలం నుండి సుమారు లి700--సంవత్సరాలుగా నిరంతరాయంగా వెలుగుతున్న అఖండ జ్యోతి (నందా దీపం)లికు విశిష్ట గుర్తింపు లభించింది.భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో అరుదైన విశేషంగా నిలిచిన ఈ పవిత్ర జ్యోతి, నిజాం కాలం నుండి నేటి వరకు ఎప్పుడూ ఆరిపోకుండా వెలుగుతుండటం గ్రామ ప్రజల అచంచల భక్తి, సంప్రదాయ పరిరక్షణ, మరియు ఆధ్యాత్మిక నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ జ్యోతి గ్రామానికి ఐశ్వర్యం, సుభిక్షం, ధాన్యసమృద్ధి ప్రసాదిస్తుందని స్థానిక భక్తులు గాఢ విశ్వాసంతో భావిస్తున్నారు.గ్రామస్తులు నిత్యం ఇంధనం సమకూర్చి ఈ పవిత్ర జ్యోతిని కొనసాగిస్తూ రావడం ఒక అరుదైన సామూహిక ఆధ్యాత్మిక సేవగా గుర్తించబడింది. శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈ విశిష్ట అఖండ జ్యోతి పరంపరను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రత్యేక రికార్డుగా గుర్తించింది.ఈ సందర్భంగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఫౌండర్ చైర్మన్ డా. చింతపట్ల వేంకటా చారి గారు మరియు డా. టి.వి. అశోక్ కుమార్ తిరునగరి గారి చేతుల మీదుగా ఆలయ ప్రతినిధులకు ప్రత్యేక గుర్తింపు సర్టిఫికేట్ సగర్వంగా ప్రదానం చేయబడింది.ఈ గుర్తింపు గంభీరావుపేట గ్రామ ఆధ్యాత్మిక వైభవాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత వెలుగులోకి తీసుకురానుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 2 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల మండల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద టీవీఎస్ ఎక్సల్- మక్కల లోడు తో సిద్దిపేట వైపు వెళు న్న లారీ ఢీ కొనగా ఆకునూర్ గ్రామానికి చెందిన కడుదూరి కీర్తన ఆమె తాత బాలయ్యకు గాయాలైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. తీవ్ర గాయాలైన ఇంటర్ చదువుతున్న విద్యార్థి కీర్తన (17)ను హుటాహుటిన అంబులెన్స్ లో సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి వైద్యుల సూచన మేరకు హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆకునూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కమిషనర్ గారికి విన్నపం

**- వార్డు సమస్యలు పరిష్కరించాలని. విన్నవించడం జరిగినది**

మెకార్తి దినపత్రిక ఏప్రిల్ 2 అక్బర్పేట్. భూంపల్లి మండలం బాస బాలకిషన్ రిపోర్టర్



సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ ధర్మాజీపేట గ్రామం దుబ్బాక మున్సిపల్ కమిషనర్ గారికి మరియు 7వార్డు కౌన్సిలర్ గోవిందు గారి శోభా గారికి వార్డు సమస్యలు విన్నవించడం జరిగినది వార్డులోను సమస్యలు ధర్మాజీపేట గేటు నుండి ఊరిలోకి వెళ్లే రోడ్డు వేయించగలరు ఏడవ వార్డు నందు బైపాస్ రోడ్డులో చెత్త వేయడం జరుగుతున్నది. ఇరువైపులా వేయడం జరుగుతుంది దానికి తగు చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ గారికి విన్నవించడం జరిగింది లైట్లు నిరంతరం పగటిపూట వెలుగుతున్నాయి ధర్మాజీపేట ఎగువ ప్రాంతంలో గల భూములకు చెరువులకు కాలువలు లేక ఇబ్బంది జరుగుతుంది కాబట్టి కాలువలు సరి చేయాలి దానిని పరచాలని కోరుచున్నారు సీసీ కెమెరాలు నిర్వాహన చేయగలరు మంచినీటి పైపు పరిష్కరించగలరు చేయగలరు వార్డులోని పలు సమస్యలను పరిష్కరించాలని కౌన్సిలర్ గారికి వార్డుపైలు కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకులు సీనియర్ నాయకులు సాయిని గణేష్ గారు ప్రజలు వాడు పైలు కౌన్సిలర్ గారికి విన్నవించడం జరిగింది

## ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా

**నిర్వహించిన గ్రామసభ లో పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌరవ శ్రీ.బక్కి వెంకటయ్య .**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 02 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.




సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండల.భూంపల్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక గ్రామసభ కార్యక్రమాలలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌరవ శ్రీ.బక్కి వెంకటయ్య గారు భూంపల్లి మరియు అక్బరు పేట గ్రామాలలో పాల్గొన్నారు.కార్యక్రమానికి ముందు తెలంగాణ రాష్ట్రీయ గీతం జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు.అనంతరం ఈ కార్యక్రమాలలో చైర్మన్ వెంకటయ్య గారు మాట్లాడుతూ.మొదట గా సీఎం సందేశం గురించి,అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు,రైతు భరోసా,200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల,మరియు ఇతర పథకాల గురించి గ్రామ సర్పంచ్ మరియు ప్రత్యేక అధికారుల చే వివరింప బడుతుంది అని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై గ్రామ సభల్లో ప్రజల ఫీడ్ బ్యాక్‌ను సేకరించాలని అధికారులకు సూచించారు.బి

## సిద్దిపేట జిల్లాలోని 508 గ్రామాలలో సభలు. కలెక్టర్

మేకార్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.



సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా 508 గ్రామాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సభలు నిర్వహించినట్లు కలెక్టర్ హైమావతి తెలిపారు ప్రభుత్వం ఐదు అంచెలుగా ఈ ప్రణాళికను అమలు చేస్తుందని వివరించారు గ్రామాలలో లబ్ధిదారులు జాబితాను చదివి వినిపిస్తున్నామని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని సవాల్ లో ప్రజల నుంచి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు జిల్లా కలెక్టర్ హైమావతి

## హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి .



**- కరపత్రాల ఆవిష్కరణ చేసిన కమిటీ సభ్యులు.**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 2 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల మండల కేంద్రంలోని కళ్యాణి గార్డెన్ లో ఈ నేల 20వ తేదీన జరగబోయే హిందూ సమ్మేళనంలో భాగంగా కార్యక్రమం కరపత్రాలను కమిటీ అధ్యక్షులు బాశెట్టి బుచ్చి రాములు ఆధ్వర్యంలో గురువారం అభయాంజనేయ స్వామి ఆలయంలో కమిటీ సభ్యులు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుచ్చి రాములు మాట్లాడుతూ. హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబాత్రయ క్షేత్రం పీఠాధిపతులు డాక్టర్ ఆదిత్య పరాశ్రీ రానున్నట్లు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమం అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఆంజనేయస్వామి మాలాధారణ స్వాములకు చేర్యాల అయ్యప్ప స్వామి ఆలయంలో బిక్ష ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.కరపత్రాల ఆవిష్కరణలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఎన్జీసీ డైరెక్టర్ WG ప్రసన్నకుమార్ ను సన్మానించిన బిస్మాట్ స్టేట్ జనరల్ సెక్రెటరీ జగ్గు మల్లారెడ్డి

మేకార్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జి తాళ్ల రవీందర్ రెడ్డి ఏప్రిల్ 2




ఈరోజు తెలంగాణ రాష్ట్ర (నేషనల్ గ్రీన్ కార్ప్స్)డైరెక్టర్ డబ్ల్యు జి ప్రసన్నకుమార్ సిద్దిపేట జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలల పర్యటన చేసినారు.అందులో భాగంగా సిద్దిపేట డిగ్రీ కళాశాలలో ఎకోక్లబ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎన్జిసి డైరెక్టర్ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రసన్నకుమార్ మాట్లాడుతూ.. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి వివిధ రకాల కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పచ్చని చెట్లను నాటండి వాటి నుండి కాలుష్యాన్ని నివారించి ఆకుపచ్చ తెలంగాణగా మార్చండి. అని విద్యార్థులకు ఉద్బోధించారు. సిద్దిపేట జిల్లాలోని పలు పాఠశాలలను, కళాశాలలను పర్యవేక్షించి, సంతృప్తి వ్యక్తం చేశారు. వ్యర్థంతో కూడా ఉపయోగకరమైనటువంటి వస్తువులను తయారు చేసే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు. ఇట్టి కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ అయోధ్య రెడ్డి గారు, విశిష్టాథితులుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సునీత మేడం గారు, ఎన్జీసీ జిల్లా కోఆర్డినేటర్ పవన్ కుమార్ గారు, సెక్టోరియల్ ఆఫీసర్ భాస్కర్ గారు ,ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు (బిస్మాట్) జగ్గు మల్లారెడ్డి గారు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంస్కృతిక కలలను కాపాడుకుందాం రాష్ట్ర కన్వీనర్ ఎల్ల పోశెట్టి

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 02 చందుర్తి మండల రిపోర్టర్.

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో హనుమాన్ దేవాలయం వద్ద బుధవారం రాత్రి సాధు సజ్జన భజనమండలి చందుర్తి కళాకారులచే శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి చరిత్ర నాటక ప్రదర్శన స్వర్గీయ తిప్పని వెంకట్రాజయ్య గారి జ్ఞాపకార్థం వారి వారసులైన తిప్పని శ్రీనివాస్ ,తిప్పని రవి తిప్పని నరేష్, తిప్పని సురేష్ ,తిప్పని శ్రీధర్ వారి ప్రోత్సాహంతో సాధు సజ్జన భజన మండలి చందుర్తి వారి సౌజన్యంతో ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ముఖ్య అతితెలుగా ఝఖీ రాష్ట్ర కన్వీనర్ ఎల్లపోశెట్టి గారు కళాకారుల ఫోరం రాష్ట్ర నాయకులు బుజ్జ కనకయ్య గారు బొడ్డు రాములు గారు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి నాటకంలో పాత్రధారులుగా మర్రి లక్ష్మయ్య, దేవుడు మల్లేశం ,పులి సత్తయ్య, మేడిశెట్టి రాజు, రాజూరి



జనార్ధన్ ,షిరిడి మల్లేశం, మరి లక్ష్మణ్ ,మరి సందీప్, దారం నరసయ్య మర్రి శంకరయ్య, అరబ్బీ మల్లేశం, తిప్పని శ్రీనివాస్ వేణు ,మర్రి నికిత మర్రి భుమేష్ ,తిప్పని భుమేష్ ,చింతం వెంకటి ,కోన దేవరజం తదితరులు ప్రదర్శించగా ఈ కార్యక్రమంలో రామన్నపేట సర్పంచ్ పోతరాజు భారతి–నాగేశం ఉప సర్పంచ్ వేణు, చందుర్తి సర్పంచ్ పులి సత్తయ్య , మాజీ సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, చెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు ,కత్తి తిరుపతి , మాజీ సర్పంచ్ ఆనందం, మాజీ సర్పంచ్ బీమారాజు కనుకరాజు ,మాజీ వీఁజ దేవస్వామి మరియు రామన్నపేట గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల - ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో "కమ్యూనికేషన్ స్కిల్స్ ఇన్ ఇంగ్లీష్ " పై సర్టిఫికెట్ కోర్స్ ముగింపు సమావేశం

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 2 గంభీరావుపేట మండల రిపోర్టర్



స్థానిక గంభరాపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు కమ్యూనికేషన్స్ స్కిల్స్ అనే అంశం పైన సర్టిఫికెట్ కోర్స్ కు సంబంధించి ముగింపు సమావేశం డాక్టర్ యెలగొండ ఆంజనేయులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ మరియు ఇన్చార్జ్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.డాక్టర్ యెలగొండ ఆంజనేయులు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ ఇంచార్జ్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులందరూ తమ తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మారుతున్న పోటీ ప్రపంచానికి అనుగుణంగా కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుపరచుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని, తగిన ఉదాహరణలతో సమయస్ఫూర్తిని అలవర్చుకొని పేరు ప్రతిష్టలతో వెలుగొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ప్రభాకర్ గారు మాట్లాడుతూ ఏ రంగంలోనైనా రాణించాలంటే, ఉన్నత రంగంలో స్థిర పడాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్ అత్యంత ఆవశ్యకమని ముగింపు కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. డి రమ్య లెక్చరర్ ఇన్ ఇంగ్లీష్ మాట్లాడుతూ ఏ రంగంలోనైనా సమాచార నైపుణ్యాలతో ఎక్స్ట్రార్డినరీగా ఆదర్శంగా నిలవచ్చని తగిన ఉదాహరణలతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రవణ్ కుమార్, సుచరణ్, శ్రీనివాస్, మనోహర్, క్రుష్ణ ప్రసాద్, మహేష్ తదితర అధ్యాపకులు అధ్యాపకేతర మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు

ఝమేకార్తి దినపత్రిక ఏప్రిల్ 2 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న గ్రామసభల సందర్భంగా జనగామ మండలం శామీర్ పేట (గణిపాక వనిత) గోపరాజు పల్లి ( తోటపల్లి రాజేశ్వరి) ఓబుల్ కేశ్వాపూర్ ( జెన్నేపల్లి జనార్ధన్ రెడ్డి) మరియు వివిధ గ్రామాలలో సర్పంచ్ ల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ ప్రజా పాలన లో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి క్లుప్తంగా ప్రజలకు,రైతులకు మరియు మహిళా లకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధికారులు,సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు అల్లం నరేందర్ ,జనగామ మండలం కాంగ్రెస్ పార్టీ లింగాల నర్సిరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ నామాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గణిపాక మహేందర్,ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సాదం మధుసూదన్, దాసరి శేఖర్,చడగొండ కృష్ణ రెడ్డి,కంసాని భాస్కర్ రెడ్డి, బాల్నే సుధాకర్,రాజు, ఆనందం,బిక్షపతి, కుమార్



యాదవ్,పృథ్వీరాజ్,మరియు వివిధ గ్రామాల నాయకులు ,కార్యకర్తలు,వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తి మండలం లో ప్రజా పాలన గ్రామసభలు



మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 02 చందుర్తి మండల రిపోర్టర్.

చందుర్తి మండలం లో ప్రజా పాలన 99 రోజుల భాగంగా గ్రామ సభలను గురువారం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గ్రామసభలో ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలంలో సాధించిన విజయాలను గ్రామసభల ద్వారా ప్రజలకు వివరించారు, చందుర్తి మండల కేంద్రంలో రైతు వేదికలో జరిగిన గ్రామసభలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రాధ పాల్గొని ప్రభుత్వ సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు, ప్రభుత్వం అందిస్తున్న రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ గృహాలు, రైతు బీమా, రైతు భరోసా, గృహజ్యోతి, ఉచిత ఆర్టీసీ బస్సుపై ప్రజలకు అవగాహన కల్పించారు, మండలంలో అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజాపాలన గ్రామసభలను ఏర్పాటు చేశారు, బండపల్లి లో జరిగిన గ్రామసభలో తాసిల్దార్ భూపతి పాల్గొన్నారు, ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రతిజ్ఞ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచులత తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామస్థాయి ఉద్యోగులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చర్ల మండలం చీమలపాడు ఇసుక సొసైటీ విషయంలో కాంగ్రెస్ నాయకురాలు మాజీ జెడ్పీటీసి శాంతమ్మ బెదిరింపుల్ని అరికట్టండి

**– సిపిఐఎంల్ మాస్ లైన్ పార్టీ అధికారులకు విజ్ఞప్తి.**



మేకార్తి దినపత్రిక

కొన్ని పత్రికలలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ కమిటీ నాయకుల పై తప్పుడు ఆరోపణలు చేసిన సందర్భంగా చర్ల పార్టీ మండల కార్యదర్శి పాలెం చుక్కయ్య మాట్లాడుతూ,చీమలపాడు ఇసుక సొసైటీ సమస్య పరిష్కరించాలని చీమలపాడు, రామంజపురం, రేగుంట,సుందరయ్య కాలనీ గ్రామాల ప్రజలు సిపిఐ ఎంఎల్ పార్టీని ఆశ్ర ఇచ్చిన సందర్భంలో చీమలపాడు ఇసుక మహిళా సొసైటీ మెజార్టీ సభ్యులకు న్యాయం చేయాలని పార్టీ భావించింది అని ఆయన అన్నారు. మా పార్టీ గిరిజనుల పట్ల గిరిజన అభివృద్ధి పట్ల ఎటువంటి భిన్నాభిప్రాయాలతో లేదని నిరంతరం ప్రజల కోసం పోరాటం చేసేటువంటి మా పార్టీపై మా నాయకులపై మాజీ జడ్పీటిసి అవాకులు చవాకులు పేల్చడం సరికాదని ఆయన అన్నారు. ఇసుక సొసైటీలో బైలాకు విరుద్ధంగా ఉన్న కొయ్యూరు గ్రామస్తులు కావాలని సొసైటీని విచ్చిన్నం చేస్తున్నారని వారన్నారు. గిరిజన ఇతరులతో ఆర్థిక సంబంధాలు ఏర్పాటు చేసుకొని నాలుగు గ్రామాల ప్రజల్ని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. బైలాలో నాలుగు గ్రామాల సంబంధించిన సభ్యులే ఉండాలని చట్టం చెప్పినప్పటికీ వాటిని పరిగణలో తీసుకోకుండా వాళ్ళ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొయ్యూరు గ్రామస్తుల్ని చీమలపాడు సొసైటీ నుండి ఇద్దరు అధికారులు తొలగించినట్టు రిపోర్ట్ ఇచ్చినప్పటికీ వాటిని పట్టించుకోకుండా కావాలని ప్రజల్ని రెచ్చగొట్టి మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. చీమలపాడు సొసైటీ కాలపరిమితి అయిపోయినప్పటికీ పాత సొసైటీ సభ్యురాలు ఎవరికీ తెలియకుండా మహాజన సభ ఏర్పాటు చేయకుండా ఇంటింటికి తిరిగి సంతకాల సేకరించే సందర్భంలో గ్రామస్తులు అడ్డుకున్నారని గుర్తు చేశారు ఈ విషయంపై జిల్లా కలెక్టర్, డిసిఓ,ఐటిడిఏ అధికారులకి తెలియజేశామని సభ్యులు మహాజన సభ ఏర్పాటు చేసుకుంటామని అధికారులకు దరఖాస్తు పెట్టుకున్నప్పుడు మహాజన సభ ఏర్పాటు చేశారని ఆరోజు అధికారులు పోలీసులు హాజరయ్యారని కావాలని కొయ్యూరు గ్రామస్తులు గొడవకు దిగారు అని చర్ల పోలీస్ వారు చెప్పినప్పటికీ వినకుండా మా సభ్యుల్ని ఇబ్బందులకు గురి చేశారని ఆయన గుర్తు చేశారు ఇలా అనేక సందర్భాల్లో తప్పుడు పద్ధతుల్ని వ్యవహరిస్తూ సొసైటీని చిన్నాభిన్నం చేసిన మీరు మా డివిజన్ నాయకుల పై తప్పుడు ఆరోపణ చేస్తున్నారని ఈ పద్ధతి సరికాదని ఆయన గుర్తు చేశారు. గిరిజన ఇతరులమని మాట్లాడుతున్న మీరు మా పార్టీ డివిజన్ ఆఫీసుకు వచ్చి ఓ కాంట్రాక్టర్ తో మాట్లాడించినప్పుడు ఆయన గిరిజనుడా, గిరిజన ఇతరుడా కాదా అనేది మీకు తెలియదని ఆయన అన్నారు ఇలా అనేక సందర్భాల్లో మీరు చేసినటువంటి తప్పుడు పనులు చేసిన మా పార్టీ చాలా సమన్వయంగా ఉందని చీమలపాడు ఇసుక మహిళా సొసైటీని నాలుగు గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని గత ఆరు నెలల నుండి ఉద్యమాలు చేపడుతుందని ఆయన అన్నారు. మీరు చెప్పేటి బ్లాక్మెయిల్ రాజకీయాలు గాని గిరిజనులపై దురుసుగా మాట్లాడేది గాని మా పార్టీ నాయకులు ఎక్కడా కూడా అటువంటి పద్ధతి ఉండదని అలా చేసేవారు ముఖ్యంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలో ఉండలేరని మా పార్టీ నాయకులపై మాట్లాడే ముందు తెలుసుకొని మాట్లాడితే మంచిదని ఆయన హెచ్చరించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు తెలియజేయడం జరిగిందని ఈ సమస్యని అధికారులు అతి త్వరగా పరిష్కారం చేయాలని ఆయన చేశారు. ఈ కార్యక్రమంలో చర్ల మండలం పార్టీ మండల కమిటీ సభ్యులు పాలెం నాగరాజు, ఇప్ప సామ్రాజ్యం చీమలపాడు సొసైటీ అధ్యక్షురాలు, సొసైటీ సభ్యులు తల్లాడ నాగలక్ష్మి కారం సప్న వడ్డే సంధ్యారాణి ఎలగల శాంతకుమారి కాక పార్వతి సబ్కా వెంకటరమణ కుంక సమ్మక్క సోడి రాధా చూడు సమ్మక్క ఇర్పా చిట్టెమ్మ తాటి వరలక్ష్మి కల్లూరి సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

4

# లోక్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 2 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

జనగామ నియోజకవర్గం ఇంచార్జీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల ని లోక్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మరియు జనగామ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రాంతీయ అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించడం జరిగింది. గవర్నర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి తగిన సూచనలు అందించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డీ ఎం హెచ్ ఓ. డా. తుకారాం రాథోడ్

మేకార్తి దినపత్రిక



కొత్తగూడెం :జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్ , పి హెచ్ సీ ఎంపీ బంజార ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న ఆరోగ్య సేవలను సమగ్రంగా పరిశీలించారు. ముఖ్యంగా రోగనిరోధక టీకాల కార్యక్రమం (ఇమ్యునిజేషన్ సెషన్) ను ప్రత్యక్షంగా తనిఖీ చేసి, చిన్నారులకు టీకాలు వేయించే తల్లిదండ్రులతో మాట్లాడి, టీకాల ప్రాముఖ్యత, సమయానికి టీకాలు వేయించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.అనంతరం అక్కడ పనిచేస్తున్న వైద్య సిబ్బంది, ఎంపీ హెచ్ ఏ (పురుషులు) సూపర్వైజర్లతో సమావేశమై, ప్రస్తుత ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరు, గ్రామ స్థాయిలో జరుగుతున్న సేవలు, ఎదుర్కొంటున్న సమస్యలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ సిబ్బందికి పలు ముఖ్య సూచనలు జారీ చేశారు:ప్రతి గ్రామంలో ఆరోగ్య విద్యా కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించి, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించాలి సిబ్బంది తమ టూర్ డైరీలను ప్రతిరోజూ సమయానికి పూర్తి వివరాలతో నిర్వహించాలి.నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యకలాపాలన్నింటికీ సంబంధించి సరైన డాక్యుమెంటేషన్ ఉండేలా చూడాలి గ్రామ స్థాయిలో నిర్వహించిన సమావేశాలు, శిబిరాలు, అవగాహన కార్యక్రమాలలో పాల్గొన్న ప్రజల వివరాలు, వారి సంతకాలు మరియు చర్చించిన అంశాల నిమిషాలను రికార్డుల్లో నమోదు చేయాలి ఆరోగ్య సేవల నాణ్యతను మెరుగుపరచి, ప్రతి అర్హుడికి సేవలు అందేలా చర్యలు తీసుకోవాలిఅదేవిధంగా డెంగ్యూ, మలేరియా, ఫిలేరియా, జపనీస్ ఎన్సెఫలైటిస్ వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఈ వ్యాధుల నివారణకు సంబంధించిన చర్యలను గ్రామస్థాయిలో కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆయన సూచించారు. ప్రజలకు దోమల పెరుగుదలను నివారించే చర్యలు, శుభ్రత, నిల్వ నీటిని తొలగించడం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పీఓ (సీహెచ్ఐ) డా. ప్రతాప్ , డా. జి. పవని ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని డీఎంహెచ్ఓ తెలిపారు.

# (సెస్)ను (ఎన్పీడీసీఎల్)లో విలీనంచేయడాన్ని నిరసిస్తూ ర్యాలీ



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 2 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బట్టలు ధరించి బీ ఆర్ ఎస్ పార్టీ మండల ఆఫీస్ నుండి గాంధీ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ నారాయణ రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 31న సెస్ లైసెన్స్ రెన్యువల్ చేయకుండా , ఎటువంటి నోటీసు ఇవ్వకుండా ప్రభుత్వం సెస్ ను ఎన్పీడీసీ ఎల్ లో కలపాలని మొండి వైఖరి ప్రదర్శిస్తుందని అన్నారు.సిరిసిల్ల ప్రాంతం కరువు ప్రాంతమని, వెనుకబడిన ప్రాంతమని 1970లో చిన్నమనేని రాజేశ్వరరావు సెస్ ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. అప్పటినుండి రైతులకు నాణ్యమైన విద్యుత్ ఇచ్చి, మెరుగైన సేవలను అందించి రైతుల మన్నలను సెస్ సంస్థ పొందినదని, కేవలం రాజకీయ దురుద్దేశంతోనే సెస్ కు రావలసిన బాకీలను ప్రభుత్వం ఇవ్వడం లేదని అన్నారు.ప్రభుత్వ డెస్కములు 72 వేల కోట్ల అప్పులలో ఉన్నాయని, కానీ సెస్ లాభాల్లో ఉన్నదని అన్నారు. సెస్ సంస్థ 420 సర్వీస్ సభ్యులతో ప్రారంభమై, ప్రస్తుతం 3,51,772 మంది సభ్యులు ఉన్నారని అన్నారు. సెస్ లో వాటా ధనం 6 కోట్ల 32 లక్షలు ఉండగా,సెస్ ఆస్తులు 252.59 కోట్లు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం నుండి 780 కోట్లు బకాయిలు రావాల్సి ఉందని,సెస్ సంస్థ 600 కోట్లు మాత్రమే బాకీ ఉన్నదని అన్నారు.ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు 780 కోట్లు చెల్లిస్తే 180 కోట్లతో సెస్ సంస్థ లాభాల్లో ఉంటుందని అన్నారు.ఎన్పీడీసీఎల్ లో ఒక ట్రాన్స్ఫారం కాలిపోతే నాలుగు రోజుల టైం పడుతుందని, మరియు రైతులకు అదనంగా ఖర్చుల భారం అవుతుందని అన్నారు, దీని వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. సెస్ పరిధిలో ఒక్క ట్రాన్స్ఫార్మర్ కాలిపోతే 24 గంటల్లోనే , రైతులకు నూతన ట్రాన్స్ఫార్మర్ అందించి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తుందని అన్నారు.సెస్ పాలకవర్గం, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ పై కోపంతోనే ఇదంతా చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం సెస్ విలీనాన్ని ఉపసంహరించుకోవాలని , లేనియెడల గ్రామ గ్రామాన ఉద్యమం ఉద్ధృతం చేస్తామని అన్నారు

# డంపింగ్ యార్డ్ ను తరలించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

**– బీఎస్పీ ఇంచార్జ్ డాక్టర్ అంబాల ప్రభాకర్**



మేకార్తి దినపత్రిక

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం లోని సిర్సపల్లి గ్రామ శివారులో 25 ఎకరాలలో గత ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయగా అఖిలపక్షం ఆధ్వర్యంలో అట్టి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న తరుణంలో బహుజన్ సమాజ్ పార్టీ మద్దతు కోరగా బుధవారం డంపింగ్ యార్డ్ ప్రాంతానికి వెళ్లి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ ..డంపింగ్ యార్డ్ నుండి విడుదల అయ్యే విషవాయువుల వల్ల పరిసర గ్రామాల ప్రజలకే కాకుండా పంటలకువన్యప్రాణులకుముప్పు వాటిల్లుతుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ స్పందించి తక్షణమే అట్టి డంపింగ్ యార్డ్ ను మరోచోటికి మార్చి పరిసర ప్రాంత ప్రజల జీవితాలను కాపాడాలని కోరారు. లేనిచో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు మంద సమ్మయ్య, బి.ఎస్.పి ఎమ్మెల్యే ఎంపీ కంటెస్టెంట్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య, అసెంబ్లీ కార్యదర్శి గరిక చంద్రయ్య, హుజురాబాద్ మండల ఇంచార్జ్ రామ్ శ్రీనివాస్, మండల అధ్యక్షులు కండె తిరుపతి, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్, మామిండ్ల మల్లయ్య, సోషల్ మీడియా ఇన్చార్జ్ మంద జగన్, శనిగరపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులను కాపాడితే రహ్ వీర్ పథకం ద్వారా రూ.25 వేల పారితోషికం:జిల్లా ఎస్పీ.

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 02 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి




రోడ్డు ప్రమాదాల సమయంలో గాయపడిన వారికి తక్షణ సహాయం అందించి వారి ప్రాణాలను కాపాడే బాధ్యతగల పౌరులను (గుడ్ సమారిటన్స్) ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "రహ్ వీర్ పథకం" ద్వారా రూ.25,000/- నగదు పారితోషికం మరియు ప్రశంసా పత్రం అందజేయబడుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ప్రమాదం జరిగిన తొలి గంటను "గోల్డెన్ అవర్"గా పరిగణిస్తారని ఈ సమయంలో బాధితులకు సమయానికి వైద్య సహాయం అందితే అనేక ప్రాణాలు రక్షించవచ్చని పేర్కొన్నారు. కానీ కొంతమంది పోలీస్ కేసులు ఉండొచ్చనే భయంతో గాయపడిన వారికి సహాయం చేయడానికి వెనుకంజ వేస్తున్నారని ఈ భయాలను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం "రహ్ వీర్ పథకం"ను అమలు చేస్తోందని తెలిపారు.ఈపథకం ప్రకారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడిన వారికి ప్రభుత్వం రూ.25 వేల నగదు ప్రోత్సాహంతో పాటు ప్రశంసా పత్రం అందజేస్తుంది. సహాయం చేసిన వ్యక్తిపై ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే 108 అంబులెన్స్ సేవలకు సమాచారం ఇవ్వాలని, సమీపంలోని ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆసుపత్రికి గాయపడిన వారిని తరలించాలని సూచించారు. ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించి ప్రాణాలను కాపాడే కార్యంలో భాగస్వామి కావాలని కోరారు.

# అక్రమ ఇసుకరాలపై ఉక్కు పాదం ట్రాక్టర్ సీజ్ కలెక్టర్ హరిత

మేకార్తి దినపత్రిక

ఆసిఫాబాద్ జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై అధికారులు కట్టిన చర్యలు చేపట్టారు. కాఘజ్ నగర్ పెద్దవాగు నుంచి రాంపూర్ గ్రామానికి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు ఆసిఫాబాద్ పరిధిలో మరో నాలుగు ట్రాక్టర్లు సిజ్ చేశారు. జిల్లా కలెక్టర్ హరిత ఆదేశాల మేరకే ఈ చర్యలు తీసుకున్నారు. సహజ వనరులు దోపిడీపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ రవాణా అని కట్టెందుకే నిఘా కొనసాగుతుందని ప్రజలు సమాచార అందించాలని ఏఎస్పీ చింత రంజన్ సూచించారు.



# మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా?

**– పాఠశాలలో జిల్లా కలెక్టర్ అంకిత్ ఆగ్రహం**



మేకార్తి దినపత్రిక

:దమ్మపేట మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం విస్తృత పర్యటన నిర్వహిస్తూ తహసీల్దార్ కార్యాలయం, పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవలు, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ముఖ్యంగా మధ్యాహ్న భోజన నాణ్యతపై సమగ్రంగా ఆరా తీశారు.మొదటగా దమ్మపేట తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్, కార్యాలయంలోని అన్ని విభాగాలను తనిఖీ చేసి, దరఖాస్తుల పరిష్కార విధానంపై అధికారులను ప్రశ్నించారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి, కుల ధృవీకరణ, ఆదాయ, నివాస ధృవీకరణ, రేషన్ కార్డుల వంటి దరఖాస్తుల పురోగతిని తెలుసుకున్నారు. దరఖాస్తులను నిర్ణీత గడువులోనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. మీ సేవ ద్వారా చెల్లించవలసిన రుసుముల వివరాలను కార్యాలయంలో స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు.భూ సమస్యలు, సర్టిఫికెట్ల జారీ వంటి అంశాలు మండల స్థాయిలోనే పరిష్కారం కావాల్సి ఉండగా, ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి ఎందుకు దూర ప్రాంతాల నుంచి రావాల్సి వస్తోందని తహసీల్దార్‌ను ప్రశ్నించారు. సమస్యలను స్థానికంగానే త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రికార్డు రూమ్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమావేశమై, విద్యుత్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, వ్యవసాయం, పోలీస్ శాఖల పనితీరును సమీక్షించారు. గ్రామసభల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేయాలని, వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం దమ్మపేట తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించిన కలెక్టర్,ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న భోజనాన్ని నేరుగా పరిశీలించారు. మెనూ ప్రకారం ఆ రోజు చికెన్ బగారా రైస్ అందించాల్సి ఉండగా, అది అందుబాటులో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, మెనూ పాటించకపోవడంపై సంబంధిత సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థులకు అందించవలసిన ఆహారాన్ని ఎందుకు ప్రదర్శించడం లేదని వెంటనే ప్రదర్శించాలని ఆదేశించారు. విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న ఆహారాన్ని స్వయంగా రుచి చూసిన కలెక్టర్, ఆహార నాణ్యతపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా? అని ప్రశ్నిస్తూ వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్మేకర్ కూర సరిగా నువ్వు ఉడక పోవడం , రుచి, నాణ్యత లోపించడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ, విద్యార్థులకు పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారం అందించాలని, భవిష్యత్తులో నిర్లక్ష్యం పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునే ప్రదేశంలో కుళాయిలకు ట్యాప్‌లు లేకపోవడంతో నీరు వృథాగా పోతున్న పరిస్థితిని గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం మందలపల్లి క్రాస్ రోడ్డు వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను పరిశీలించిన కలెక్టర్, అక్కడ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యత, సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి కూరగాయలు, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. వంటశాలలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు, భద్రతా చర్యలపై ఆరా తీసి, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో తహసీల్దార్ రామ్ నరేష్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంఈఓ జగదీష్, ఉపాధ్యాయురాలు స్టెల్లా, వార్డెన్ దుర్గ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అగ్రహారం జోడాంజనేయ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 02 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

వేములవాడ మండలం అగ్రహారం లోని శ్రీ జోడాంజనేయ స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ దర్శించుకున్నారు. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాన్ని దర్శించుకునేందుకు జిల్లా కలెక్టర్ విచ్చేయగా ఆలయ ఇంచార్జి ఈఓ వెంకన్న, అర్చకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వరకట్నం హత్య కేసులో భర్తతో పాటు మరో ఇద్దరికి జీవిత ఖైదు.



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 02 రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

నేరాలకు పాల్పడిన వారికీ జైలు శిక్షలు తప్పదు,శిక్షలతోనే సమాజంలో మార్పు. నిందుతులకు శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను , పిపిలను,కోర్ట్ కానిస్టేబుల్లను అభినందించిన జిల్లా ఎస్పీ. రుద్రంగి పోలీస్ స్టేషన్ లో నమోదైన వరకట్నం వేధింపు హత్య కేసులో భర్తతో పాటు మరో ఇద్దరికి జీవిత ఖైదు విధించినట్లు గురువారం రోజున సిరిసిల్ల జిల్లా ప్రధాన నాయమూర్తి నీరజ తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

**వివరాల మేరకు**

రుద్రంగి గ్రామానికి చెందిన ఏనుగందుల రాజయ్యకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన కుమార్తె హేమలత (పద్మ)ను అదే గ్రామానికి చెందిన సింగారపు జనార్ధన్‌కు కట్నాలు, కానుకలు ఇచ్చి వివాహం చేశారు. అయితే, వివాహం జరిగిన కొద్ది రోజుల తరువాత అదనపు కట్నం తీసుకురావాలని భర్త సింగారపు జనార్ధన్, ఆడపడుచు సింగారపు శారద, మేనల్లుడు తెడ్డు సాగర్, అలాగే జనార్ధన్ అన్న కుమార్తె సింగారపు దివ్య కలిసి హేమలతను వేధించడం ప్రారంభించారు.ఈ విషయంపై గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించగా, ఇకపై హేమలతను బాగా చూసుకుంటానని జనార్ధన్ హామీ ఇచ్చి, ఆమెను తిరిగి తనతో కాపురానికి తీసుకెళ్లాడు.తేదీ 3-4-2018 రోజున మళ్ళీ అదనపు వరకట్నం తీసుకొని రావాలని వేధించినడు,అట్టి విషయంలో గొడవ జరుగగా పై నాలుగురు కలిసి హేమలతను కొట్టి చంపాలనే ఉద్దేశంతో రోకలి బండతో తల పైన కొట్టి చంపినారు.ఇట్టి కేసు లొ మృతురాలు యొక్క తమ్ముడు అయినా ఏనుగుందుల సతీష్ పిర్యాదు మేరకు అప్పటి రుద్రంగి ఎస్.ఐ విద్యాసాగర్ కేసు నమోదు చేసినారు, ఇట్టి కేసు లొ అప్పటి డిఎస్పీ వెంకటరమణ కోర్ట్ లొ ఛార్జిషిట్ దాకాలు చేయగా, ఇట్టి కేసులో ప్రాసిక్యూషన్ తరుపున పెంట శ్రీనివాస్ వాదించగా చందుర్తి సి.ఐ వెంకటర్వర్లు, జమీా ూ× రవీందర్ నాయడు ఆధ్వర్యంలో కోర్ట్ మానిటీరింగ్ కానిస్టేబులు నవీన్, లతీఫ్ , శ్రీనివాస్ లు కోర్ట్ లో 19 మంది సాక్షులను ప్రవేశ పెట్టగా కేసు పూర్వ పరాలు పరిశీలిచిన తరువాత సిరిసిల్ల జిల్లా ప్రధాన నాయమూర్తి నీరజ గారు నిందుతులకు ఒక్కొక్కరికి జీవిత ఖైదు తో పాటు ఒక్కొక్కరికి 2000/- రూపాయలు జరినామా విధించారు.

ఇట్టి కేసు లొ ూా4 అయినట్టు వంటి సింగరపు దివ్య మైనర్ కావడం వలన ఆమె పైన కేసు ప్రస్తుతం జూవినల్ కోర్ట్ లో నడుస్తున్నది

ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...

సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని,శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.పైకేసులలో నిందితులకి శిక్ష పడటంలో కృషి చేసిన పీపీలు పెంట శ్రీనివాస్, చందుర్తి సి.ఐ వెంకటర్వర్లు, జమీా ూ× రవీందర్ నాయడు,కోర్ట్ మానిటీరింగ్ కానిస్టేబులు నవీన్, లతీఫ్ , శ్రీనివాస్ లు అప్పటి పోలీస్ అధికారులు ఎస్.ఐ మరియు డిఎస్పీ లను జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కిరణ్ కుమార్ ముదలక్కర్ బాధ్యతల స్వీకరణ




మేకార్తి దినపత్రిక

కొత్తగూడెం లీగల్ ఇటీవల జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో 30ఓట్ల మెజారిటీతో గెలుపొందిన పాల్వంచ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది కిరణ్ కుమార్ ముదలక్కర్ బుధవారం జిల్లా కోర్టు లైబ్రరీ హాల్ నందు ఎన్నికల అధికారి పలివెల గణేష్ బాబు నుండి భాధ్యతలు స్వీకరించారు.ఈసందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదులకు అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అందరిని సమన్వయం చేసుకుంటూ,న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రణాళిక బద్దంగా పనిచేస్తానని,నూతన జిల్లా కోర్ట్ భవన నిర్మాణం పూర్తిచేసేలా చర్యలు చేపడుతామని పేర్కొన్నారు.అనంతరం గెలుపొందిన బార్ అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.2026-27 సంవత్సరానికి అధ్యక్షుడిగా,ప్యానెల్ లో గెలుపొందిన వివిధ హోదాల్లోని సభ్యులు తమ పదవులకు వన్నె తెచ్చేలా పనిచేస్తామని హామీ ఇచ్చారు.కిరణ్ కుమార్ తో పాటు లిజిల్లా ఉపాధ్యక్షులు కాటూరి సంజీవ్ రావు,శషాజన్ పర్వీన్,జిల్లా ప్రధాన కార్యదర్శి గడిపెల్లి మహేష్,సంయుక్త కార్యదర్శి గడదాస్ నాగరాజు,గ్రంథాలయ కార్యదర్శి దొడ్డ ప్రసాద్,కోశాధికారిగా గుళ్ళ సంధ్యరాణి క్రీడలు మరియు సంస్కృతిక విభాగం కార్యదర్శులుగా బానోత్ దేవదాస్,నకిరికంటి ఉమా,మహిళ ప్రతినిధిగా నిమ్మలురి ఉషారాణిలు నియామకపాత్రలు స్వీకరించారు.మొత్తం 10 స్థానాలకు ఎన్నికలు జరగ్గా కిరణ్ కుమార్ ప్యానెల్ నుండి పోటీచేసిన 9 మంది గెలుపొందారు.ఈకార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జీ.వి.కే మనోహర్,బాబురావు,ఉటుకురి పురుషోత్తం,పలివేల సాంబశివరావు,ఆర్.విజయ్ కుమార్,లక్కినేని సత్యనారాయణ,రమేష్ కుమార్ మక్కడ్,గాజుల రామ్మూర్తి,అనుబ్రోలు రాంప్రసాద్,భాగం మాధవరావు తదితరులు పాల్గొన్నారు

# వాంకిడి మండలంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన పోలీసులు



మేకార్తి దినపత్రిక


వాంకిడి మండల ఎస్ఐ దుర్గం మహేందర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ఖమన క్రాస్ రోడ్డు వద్ద సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసులు ప్రజలకు సైబర్ నేరాల పెరుగుతున్న ప్రభావం గురించి వివరంగా తెలియజేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ సైబర్ మోసాలు కూడా పెరుగుతున్నాయని, ముఖ్యంగా మొబైల్ ఫోన్లు,సోషల్ మీడియా, ఆన్‌లైన్ బ్యాంకింగ్ వినియోగం సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రజలు తెలియని నంబర్ల నుండి వచ్చే కాల్స్,సందేశాలు, లింకులు పట్ల జాగ్రత్తగా ఉండాలని,ముఖ్యంగా ఓటీపీలు,బ్యాంక్ వివరాలు,ఆధార్ సమాచారం వంటి వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు.లాటరీలు, గిఫ్టులు,జాబ్ ఆఫర్లు, కేవైసీ అప్‌డేట్ పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్‌ను నమ్మవద్దని స్పష్టం చేశారు.అలాగే సోషల్ మీడియాలో అపరిచితుల ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు అంగీకరించడంలో జాగ్రత్త వహించాలని తెలిపారు.ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు సైబర్ నేరాల నుంచి రక్షణ పొందడానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అనుమానాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే స్పందించి, సంబంధిత బ్యాంక్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాలకు గురైనట్లయితే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం పెంచడమే లక్ష్యంగా పోలీసులు పనిచేస్తున్నారని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటే సైబర్ మోసాలను నివారించవచ్చని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వ్యాపారులు,యువకులు పాల్గొని పోలీసుల సూచనలను ఆసక్తిగా వినిపించారు.

# నేడే దమ్మపేట గ్రామసభ



మేకార్తి దినపత్రిక

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 2వ తేదీ గ్రామసభలు నిర్వహించనున్న సందర్భంగా దమ్మపేట గ్రామ పంచాయతీ గ్రామ సభను మర్రి భక్తాంజనేయ స్వామి ఆలయం ప్రక్కన గల పంచాయతీ స్థలంలో సర్పంచ్ పగడాల రమాదేవి అధ్యక్షతన గురువారం ఉదయం 10 గంటల నుండి నిర్వహించనున్నట్లు, ఈ గ్రామసభలో సంబంధిత అధికారులు పాల్గొంటారు అని, గ్రామస్తులు పాల్గొని గ్రామసభను విజయవంతం చేయవలసిందిగా పంచాయతీ కార్యదర్శి బండి అనంత కుమార్ తెలియజేశారు




PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com